# 7. వైరస్ బారినుండి రక్షణ ఎలా?

వ్యక్తిగత జీవితంలో మన పనిముట్లను, యితర సామగ్రిని ఎలా **కాపాడు**కుంటామో కంప్యూటర్లను కూడ వైరస్ ల బారినుండి రక్షించు కోవాలి. చాలామంది దీనిని అశ్రద్ధ చేస్తారు లేదా దీని సంగతి వేరే ఎవరో చూసుకుంటారులే అని వదిలేస్తారు. అయితే యీ అజాగ్రత్త వల్ల ఎంతో విలువైన సమాచారం కోల్పోయే ప్రమాదం వుంది. అసలు వైరస్ అంటే ఏమిటి ? కంప్యూటర్లను పాడుచేసే ప్రోగ్రామ్‌లకే వైరస్ అని పేరు. మనం వాడే ప్రతి ఫ్లాపీ లేదా ఉచితంగా వచ్చే సాఫ్ట్‌వేర్‌లు పరీక్షించకుండా మాత్రం వాడకూడదు. ఎవరైనా అనధికారంగా కాపీ చేసుకొని తమ కంప్యూటర్‌లో దాచుకుని వాడుకోడం మొదలు పెడతారో వారు కాపీ చేసుకున్న ప్యాకేజి పనిచేయడం మానేస్తుంది లేదా విచిత్రంగా పనిచేస్తుంది. ఈ వైరస్ ఏ ప్యాకేజి ద్వారా వచ్చిందో దానికే పరిమితం కాకుండా కంప్యూటర్‌లోని ప్రతి అంగుళాన్ని నాశనం చేస్తుంది. అంతేకాక ముందు ఉన్న డేటా కూడా నాశనం అవుతుంది.

కంప్యూటర్‌కు వచ్చే వైరస్‌లు బూట్ సెక్టార్ వైరస్, సిస్టమ్ వైరస్, ప్రోగ్రామ్ వైరస్‌లని మూడు వర్గాలుగా ఉంటాయి.

1. **బూట్ సెక్టార్ వైరస్ :** పిసిలో ఉండే హార్డ్ డిస్క్‌లో వుండే జీరో (సున్న) సెక్టార్ అన్నదే బూట్ సెక్టార్.ఏఏ వైరస్‌లైతే ఆ బూట్ సెక్టార్‌లో ఉండి అల్లకల్లోలం చేస్తాయో అవి బూట్ సెక్టార్ వైరస్‌లు అన్నమాట.

2. **సిస్టమ్ వైరస్ :** సిస్టమ్ వైరస్ బూట్ వైరస్‌లా కాక కంప్యూటర్ స్విచ్ ఆన్ చేయగానే ఆపరేటింగ్ సిస్టమ్‌నే పాడుచేస్తాయి. హార్డ్‌డిస్క్‌ను కానీ, ఫ్లాపీను కానీ మనం వాడమని కంప్యూటర్‌కు ఆజ్ఞ ఇచ్చినాసరే, ఈ వైరస్‌లు చొచ్చుకుని పోయి వాటిని పాడుచేస్తాయి.

3. **ప్రోగ్రామ్ వైరస్ :** మనకు కావలసిన ప్రోగ్రామ్‌ను వేరొక కంప్యూటర్ నుండి కాపీ చేసినపుడు ఆ కంప్యూటర్‌లో వైరస్ వుంటే అది ప్రోగ్రాముతో పాటు ఫ్లాపీలోకి వస్తుంది. ఆ ఫ్లాపీని తీసుకు వచ్చి మన కంప్యూటర్‌లో కాపీ చేస్తే వైరస్ మన కంప్యూటర్‌లోకి వస్తుంది. దానివలన మన కంప్యూటర్‌లోని సాఫ్ట్ వేర్ మొత్తం పాడైపోతుంది. వైరస్ వలన కలిగే నష్టాన్ని యాంటీవైరస్‌లు రెండు రకాలుగా నిరోధిస్తాయి.

**వైరస్‌ల నివారణ, తొలగింపు.**

**(అ) నివారణ మార్గం :** నివారణమార్గం అంటే దానిలో ఓ భాగం పిసి RAM మేమరీలోనే ఉండి, పి.సి.లోని ఏ ప్రోగ్రామ్ కన్నా వైరస్ వచ్చిందా లేదా అని పరీక్షిస్తుంది. అలాగే మనం వాడే ఫ్లాపీలు కూడా తనిఖీ చేసి గాని వాడనివ్వదు.

**(ఆ) వైరస్‌లను తొలగించడం :** దీనినే యాంటీవైరస్ అని అంటారు. వైరస్‌ను గుర్తించడం, వైరస్‌లను పిసిలో ఎక్కకుండా నిరోధించడానికి, నష్టాన్ని నివారించడానికి ఉపయోగించవచ్చు.

***